క్లుప్తంగా

అంగడి నిర్మానుష్యం



భిక్కనూరు : భానుడి ప్రతాపం విపరీతంగా ఉండడంతో భిక్కనూరు మండల కేంద్రంలో అంగడి ఉన్నప్పటికీ ప్రజలు ఎవ్వరూ రాకపోగా గాంధీచౌక్ ప్రాంతం ఆదివారం మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారింది. ప్రతి ఆదివారం గాంధీచౌక్ ప్రాంతంలో అంగడి కొనసాగుతుంది. ఎండ తీవ్రతను భరించలేక కూరగాయాలు విక్రయించే వ్యాపారులు, రైతులు 5 గంటల వరకు రాకపోవడంతో గాంధీచౌక్ ప్రాతం పూర్తిగా బోసిపోయింది. ఎండ వేడిమితో పాటు ఉక్కపోత వేడిగాలులు రావడంతో వ్యాపారులు ఆదివారం భిక్కనూరులో అంగడి ఉన్నప్పటికి తమ వ్యాపార సంస్థలను మధ్యాహ్నం నాలుగు గంటల వరకు మూసి ఉంచారు.

రైతులకు బీజేపీతో నష్టం



ఎల్లారెడ్డిరూరల్ (ఎల్లారెడ్డి) : రైతులకు నష్టం కలిగిస్తున్న బీజేపీని కేంద్రంలో గద్దె దించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన సిఫార్సులను అమలు చేయట్లేదన్నారు. వరి క్వింటాలుకు రూ. 5,076 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ. 2,183 మాత్రమే ఇస్తోందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు వినోద్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ గోపి, రైతు నాయకులు జహీరుద్దీన్ తదితరులున్నారు.

'పార్లమెంట్‌లో గొంతు వినిపిస్తా'



నిజాంసాగర్(జుక్కల్) : సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే పార్లమెంట్‌లో గొంతు వినిపిస్తానని జహీరాబాద్ పార్లమెంట్ ఎఐఎఫ్‌బీ అభ్యర్థి గుర్రపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

జోరుగా ఉపాధిహామీ పనులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జోరుగా జరుగుతున్నాయి. చెరువులలో ఉన్న మట్టిని తొలగించి ట్రాక్టర్లలో తమ పంటపొలాలకు తరలిస్తున్నారు. తాడ్వాయితో పాటు ఎండ్రియాల్, చిట్యాల, ఎర్రాపహడ్, కృష్ణాజీవాడి, బ్రహ్మాజీవాడి, నందివాడ, తదితర గ్రామాలలో ఉన్న చెరువులలో పేరుకుపోయిన పూడిక మట్టిని తొలగిస్తున్నారు. మండలంలో 9,750 జాబ్‌కార్డులు ఉండగా సుమారు 5,000 మంది కూలీలు పనిచేస్తున్నారు. ఎంపీడీవో సాజిద్ అలీ, ఏపీవో శృతి, టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాల్లో పనులను పరిశీలిస్తున్నారు.

కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు



కామారెడ్డి టౌన్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు అబ్బాస్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీని ఓడించడమే సీపీఎం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్, జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతీరాం నాయక్ తదితరులున్నారు.

ఉచిత వైద్య సేవలు

కామారెడ్డి అర్బన్ : పట్టణంలోని స్పర్శ స్కిన్ అండ్ ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ఆర్. సందీప్‌కుమార్, సాయికృష్ణ ఆధ్వర్యంలో 96మందికి ఎండోస్కోపి, 83 మందికి చర్మసంబంధిత పరీక్షలు చేశారు. ఉచిత పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మంగళవారం వరకు పొడిగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శిబిరంలో నిర్వాహకులు భోగి సుమలత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల్లేక అవస్థలు

- పంచాయతీ కార్మికులకు అందని జీతాలు
- నిస్సహాయ స్థితిలో అధికారులు



రాజంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం

రాజంపేట : గ్రామ పంచాయతీల్లోని పారిశుధ్య కార్మికులకు సుమారు 5 నెలలుగా వేతనాలు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల్లో సుమారు 800 మందికి పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో కార్మికుడికి రూ. 8,500 కనీస వేతనాన్ని అందిస్తోంది. ఆయా గ్రామాల్లో జనాభాను బట్టి చిన్న గ్రామ పంచాయతీల్లో ఇద్దరు, పెద్ద గ్రామ పంచాయతీలో నలుగురు చొప్పున కార్మికులు పనిచేస్తున్నారు.

ప్రతిరోజూ పారిశుధ్య కార్మికులు గ్రామాల్లో ఇంటింటా చెత్తను సేకరించండతో పాటు మురికి కాలువలు ఎత్తిపోసే పనులు చేస్తున్నారు. ఇవేకాక పాఠశాలలు శుభ్రం చేయడం, డంపింగ్‌యార్డుల్లో తడిచెత్త పొడి చెత్త వేరు చేసి వర్మి కంపోస్టు ఎరువుల తయారు చేస్తున్నారు. కానీ వీరికి కనీస వేతనాలు మాత్రం నెలనెలా రాకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఒక్కో గ్రామ పంచాయతీ పరిధీలలో సుమారు 5 నుండి నుండి 6 నెలలుగా జీతాలు అందడంలేదు.

నిధుల్లేక..

ప్రస్తుతం పంచాయతీల్లో రెండేళ్లుగా ఎస్‌ఎఫ్‌సీ నిధులు, 6 నెలలుగా 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. దీంతో గ్రామ పంచాయతీలకు నిధులు సకాలంలో రాకపోవడంతో సంబంధిత గ్రామ పంచాయతీల్లోని సిబ్బంది వేతనాలు అందడం లేదు. జనరల్ ఫండ్ కూడా లేకపోవడంతో పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదు. దీంతో ఆర్నెళ్ల నుంచి సిబ్బంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటూనే రోజూ జీపీల్లో విధులు కొనసాగిస్తున్నారు.

ఇబ్బందిగా ఉంది..



కొన్ని నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులను అడిగితే జీపీల్లో బడ్జెట్ లేదని చెబుతున్నారు. నెలనెలా జీతాలు రాకపోతే మాకు పూట గడిచేది ఎట్లా. ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా జీతాలు అందించాలని కోరుతున్నాం.

– భద్రప్ప, కొండాపూర్ జీపీ కార్మికుడు

నిధులు రావట్లేదు..

ప్రస్తుతం ఎస్‌ఎఫ్‌సీ, 15 ఆర్థిక సంఘం నుండి నిధులు రాకపోవడంతో జీపీలు నడపడం ఇబ్బందిగా మారింది. కొన్ని సందర్భాల్లో జనరల్ ఫండ్ నుండి సిబ్బందికి వేతనాలు అందిస్తున్నాం. గ్రామ పంచాయతీలలో ఉన్న ఇబ్బందులపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

– రఘురాం, ఎంపీవో

కాంగ్రెస్ పాలనతోనే ప్రజలకు లబ్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



అంతాపూర్‌లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రచారం

లింగంపేట(ఎల్లారెడ్డి) : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రితో మాట్లాడి లింగంపేట మండలంలో 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ను, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన లింగంపేట మండలంలోని మోతె, గాంధీనగర్, ముస్తాపూర్, ఒంటర్‌పల్లి, సురాయిపల్లి తదితర గ్రామాల్లో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్‌శెట్కార్‌ను గెలిపిస్తే కామారెడ్డి నుంచి లింగంపేట, ఎల్లారెడ్డి మీదుగా బీదర్ వరకు రైల్వేలైన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్, సంతోష్‌రెడ్డి, మోహిద్, సక్కు, ఎల్లమయ్య, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాహుల్ ప్రధాని కావడం ఖాయం

నిజాంసాగర్(జుక్కల్) :దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తోందని, రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. జుక్కల్ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి,నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

మద్నూర్(జుక్కల్) : ప్రజలు బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. మండలంలోని పెద్దతడ్గూర్, చిన్న తడ్గూర్, అంతాపూర్ గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ బాల్‌రాజ్, సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సాయిలు ఉన్నారు.



అంకోల్ క్యాంప్‌లో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : కాంగ్రెస్ పాలనతోనే ప్రజలకు లబ్ధి చేకూరుతుందని మాజి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అంకోల్ క్యాంప్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నందు రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ కిషోర్ యాదవ్, ఎంపీటీసీ కుమ్మరి నారాయణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పోచారం పర్యటన



బాన్సువాడ : పట్టణంలోని మిస్త్రీ గల్లీలో ఆదివారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పర్యాటించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్నదే నా లక్ష్యమన్నారు. కాలనీ వాసులకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా వచ్చి కలవొచ్చన్నారు. నియోజకవర్గంలోని శంకోర మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే పోచారం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, గురువినయ్, వాహాబ్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది



బాన్సువాడ రూరల్ : ఎన్నికల్లో ఎలాగైనా గెలువాలని అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పథకాలేవీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీఆర్‌ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన బోర్లం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. హనుమాన్ జయంతి నాటికి బాన్సువాడలో 108 ఫీట్ల హనుమాన్ విగ్రహాన్ని నెలకొల్పనున్నట్లు తెలిపారు. 10ఏళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ అభివృద్ధికి ఏమీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు గోపన్‌పల్లి సాయిలు, నాయకులు నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, పర్వారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి తదితరులున్నారు.

తెలంగాణ జనసమితి ప్రచారం



కామారెడ్డి రూరల్ : మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ 13వ వార్డులో కాంగ్రెస్, తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేశ్ శెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి నిజ్జన్న రమేశ్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి భారీ చేరికలు

మాచారెడ్డి : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ లకు చెందిన 200మంది ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కాకుల గుట్ట తండా మాజీ ఉప సర్పంచ్ నరేష్ వార్డు సభ్యుడు హన్మాండ్లు అక్కాపూర్ గ్రామానికి చెందిన బేతి చంద్రం, విజయ్ రెడ్డి, వంశీధర్ రెడ్డి తదితరులు పార్టీలో చేరారు.

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీజేపీ పార్టీలో చేశారు. బీజేపీ నేత పటేల్ వారిని ఆహ్వానించారు. బీజేపీ నాయకులు లింగాల శంకర్ పటేల్, రౌతు రాజు ఉన్నారు.



మాచారెడ్డిలో గ్రామాల కార్యకర్తలను బీజేపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేవీఆర్

కామారెడ్డి టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపునకు కృషి చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో బీజేపీలో చేరికలు జరిగాయి. చిన్న మల్లారెడ్డికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రాజిరెడ్డి, 100 యువకులు, రాజంపేట నుంచి 100 మంది బీజేపీలో చేరారు.



నిజాంసాగర్‌లో..



కామారెడ్డి పట్టణంలో..

గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం





తాడ్వాయిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, హన్మాజీపేట్‌లో..

జిల్లావ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కోరుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి జరుగుతుందని వివరించారు.



బిచ్కుందలో..



భిక్కనూరులో..



ఎల్లారెడ్డిలో..



దోమకొండలో..

భారీ మెజార్టీతో బీజేపీని గెలిపించాలి





బీబీపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, పిట్లంలో..

బీబీపేట : ప్రజలు తన అమూల్యమైన ఓటును వేసి బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు రంజిత్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రతి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివ, సురేష్, సంతోష్ గౌడ్, ప్రవీణ్, దేవరాజు గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రమైన పిట్లంలో బీజేపీ పార్టీ నాయకులు ఆదివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు అశోక్‌రాజ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకు ఓటు వేసి ఎంపీగా బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్ల శివ, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని హాజీపూర్ గ్రామంలో బిజేపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి మోదీ లబ్ధి చేకూరుతుందని,దేశంలో కుటుంబ పాలనను అంతం చేయాలంటే పువ్వు గుర్తుకు ఓటు వేయాలన్నారు. పల్లె ప్రకృతి వనం,వైకుంఠదామం,సిసి రోడ్డు, డ్రైనేజీలు, గ్యాస్ సిలెండర్‌లు అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులే అని గుర్తు చేశారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్, మల్లేష్, రవి, పాల్గొన్నారు.



హాజీపూర్‌లో..

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి





ఎల్లారెడ్డిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, తుజాల్పూర్‌లో..

బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు జిల్లావ్యాప్తంగా ర్యాలీలు, ఇంటింటికీ ప్రచారాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు ప్రజలకు వివరించారు.



తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడిలో..



దూప్‌సింగ్ తండాలో..



గజ్యానాయక్ తండాలో..



దోమకొండలో..

నియామకం



మాచారెడ్డి : బీఆర్‌ఎస్ మండల శాఖ యువజన విభాగం అధ్యక్షుడిగా బదావత్ లష్కర్ నాయక్‌ను మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నియమించారు. ఈమేరకు ఆయనకు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాంరెడ్డి,బాల్ చంద్రం, బూస శ్రీనివాస్, హంజీ నాయక్ ఉన్నారు.

సంక్షిప్తం

8.5 కిలోల కంతి తొలగింపు

ఎల్లారెడ్డి : తీవ్ర కడుపునొప్పితో బాధ పడుతున్న మహిళ కడుపులో నుంచి కంతిని తొలగించినట్లు వైద్యులు డాక్టర్ రవీంద్రమోహన్ ఆదివారం తెలిపారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని అంతర్గామి గ్రామానికి చెందిన ఒడ్డె గంగవ్వ (45) కొద్ది రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధ పడుతుండడంతో ఆమెను పరిశీలించిన అనంతరం కడుపులో ఉన్న 8.5 కిలోల కంతిని ఆపరేషన్ చేసి తొలగించినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

నేడు వ్యాపారస్తులతో ఎమ్మెల్యే సమావేశం

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని మార్కెట్‌లోని దుకాణదారులు ఇతర వ్యాపారస్తులతో సోమవారం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుతో సమావేశం ఉందని కాంగ్రెస్ నాయకులు అసద్‌అలీ తెలిపారు. కోలావార్ జిన్నింగ్ మిల్లులో సమావేశం ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా వ్యాపారస్తులతో మాట్లాడి గ్రామ అభివృద్ధి కోసం పలు సూచనలు సలహాలు తీసుకుంటారని, వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీకి సహకారం అందించాలని కోరారు.

వాహనాల తనిఖీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని కామారెడ్డి - ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్స్‌లు, పొల్యూషన్, వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలతో పాటు సీటు బెల్టులు, హెల్మెట్లు ధరించని వారికి జరిమానా విధించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఎస్సై సంజీవులు, కానిస్టేబులు, హోంగార్డులు పాల్గొన్నారు.

15న మున్నూరుకాపు ప్రతిభావంతులకు అభినందన

కామారెడ్డి అర్బన్ : పదవ తరగతిలో 9.5 జీపీఏ అంతకంటే ఎక్కువ, ఇంటర్‌లో 950 మార్కులు, అంతకంటే ఎక్కువ మార్కులు పొందిన మున్నూరుకాపు విద్యార్థులను ఈనెల 15న అభినందించనున్నట్లు మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిండ్ల అంజయ్య, పెట్టుగాడి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ సాధించిన విద్యార్థులు ఈనెల 12లోగా తమ మార్కుల జిరాక్స్ కాపీని అందజేయాలని కోరారు. 9441631943, 9963007364, 94406 59352లో సంప్రదించాలన్నారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారం గ్రామంలో కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల అమ్మవారికి కొబ్బరి కాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.